

సిఎం జగన్‌కు వినాయక ప్రతిమను బహూకరిస్తున్న అల్లోల దివ్యారెడ్డి

# నిర్విరామంగా విలేజ్ క్లినిక్‌లు

≫ కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు,సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు,ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది.వీటిలో అత ృధిక భాగం కొత్తగా ఏర్పాటవుతున్నాయి.పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద ్యసేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. వీటిలో ఇప్పటికే పీపీపీ పద్ధతిలో పని చేస్తున్న 259 కేంద్రాల గడువు ముగిసిన దశలో ప్రభుత్వమేవీటి నిర్వాహణబాధ్యతలను చేపట్టింది. ప్రతి వార్డుకు రెండు కిలో మీటర్ల దూరంలో అర్బన్ హెల్త్ క్లినిక్కు ఉంటుంది.ఇక్కడకు ప్రజలు వైద్య అవసరాల నిమిత్తం 15 నిమిషాల్లో నడిచి వేళ్ళే విధంగా ఏర్పాట్లు చేసింది. 110 మున్సిపాలిటీల్లో ఇప్పటికే అర్బన్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుకు అనువుగా మ్యాపింగ్ చేసారు. పట్టణాల్లో 215 ఆరోగ్య కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. 355 ఆస్పత్రుల్లో సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే స్థలాలను గుర్తించింది. వీటిలో నిర్మాణ పనులను ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ చర్యలను చేపట్టింది. ప్రభు త్వం కొత్తగా ఏర్పాటు చేసిన టెలిమెడిసిన్ కార్యక్రమంతో కుడా ఈ క్లినిక్కులు లింకయి ఉంటాయి. ప్రజలకు అవసరమైతే టెలిమెడిసిన్ పరిధిలో వైద్యసేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వం టెలిమెడిసిన్ కాల్‌సెం టరును ఏర్పాటు చేసింది.14410 టోల్‌ఫ్రీ నెంబరుకు మిస్డ్‌కాల్ ఇస్తే అక్కడ ఉండే ఫ్యానల్ వైద్యులు తిరిగి కాల్ చేస్తారు.రోగి ఇచ్చే సమాచారాన్ని అనుసరించిఅతని ఆరోగ్యస్థితిని అంచనా వేస్తారు.అతనికి తగిన మందులను సూచి స్తారు. ఈ మందులను గ్రామీణ ప్రాంతాలకు ఆ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉద్యోగి మో టారు బైక్‌పై వచ్చి అందజేస్తారు. అంతేకాకుండా రోగిస్థి ్తిగతులపై ఫాలో ఆప్‌ఉంటుంది, అవసరాన్ని బట్టి వారికి సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రా ని కి తీసుకుని వెళ్ళివైద్యం చేస్తారు. రోగస్థితిన బట్టి ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వెళ్తారు.ప్రతి ఆరోగ్య కేంద్రంలోగాని, సామాజిక వైద్యశాలలోగాని ప్రపంచ ఆరోగ్యసంస్థ స్టాండర్డ్సు తగిన విధంగా 500లకుపైగా మందులను అందుబాటులో ఉంచుతారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా వైద్యఆరోగ్య శాఖ తన ప్రణాళికను అమలులోకి తీసుకుని వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సుఖఃప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ్య ఆస రా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ. అయిదువేలు,సిజేరియన్ అయితే రూ. మూడుంఏలు ఇవ్వాలని నిర్ణయించింది. వైద్యం అత్యంత కీలకమైందని,పేద వారందరికి ఆధునీక వైద్యసే వలను అందుబాటులోకి తీసుకుని రావడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సీఎం జగన్ స్పష్టం చేస్తున్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:30/08/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 544789
2nd Prize Rs.7000/- 09102
3rd Prize Rs.3500/-
17768 18117 22799 38236 45567
55753 72952 78592 95675 99610
4th Prize Rs.200/-
0055 1077 2410 3836 4266 4621 5139
7694 8128 9942
5th Prize Rs.100/-
3317 4482 4977 5010 5926 7030 7613
8233 8670 9457
6th Prize Rs.50/-
0020 0813 2784 4475 6080 8261 9459
0083 0874 2885 4499 6118 8384 9463
0106 0937 3162 4572 6244 8521 9489
0176 0949 3721 4576 6517 8609 9729
0296 1257 3852 4665 6613 8674 9766
0304 1373 3958 4749 6647 8747 9864
0437 1505 4004 4967 6917 8789 9871
0456 1749 4099 4979 7401 8864 9874
0480 1847 4165 4982 7544 8994 9886
0535 1958 4231 5117 7733 9032 9910
0638 2065 4245 5166 7749 9131
0661 2205 4285 5373 7832 9197
0692 2277 4298 5380 7942 9218
0787 2375 4329 5582 8002 9228
0794 2569 4360 5669 8016 9262

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 731561
2nd Prize Rs.7000/- 46701
3rd Prize Rs.3500/-
13404 17728 29185 30720 34998
39922 46692 58286 66385 94712
4th Prize Rs.200/-
0342 0693 1186 2336 4770 5064 5490
6724 6853 9687
5th Prize Rs.100/-
0534 2129 2764 3204 3620 4727 4910
5178 7118 7555
6th Prize Rs.50/-
0001 1071 2464 3673 4760 6984 8808
0122 1178 2504 3708 4780 7018 9006
0184 1179 2606 3782 4930 7110 9271
0255 1260 2630 3838 4949 7178 9558
0479 1445 2680 3905 5016 7278 9564
0480 1470 2818 3934 5206 7356 9696
0511 1498 2837 4210 5215 7889 9744
0531 1622 2993 4309 5686 7896 9757
0552 1723 3105 4324 5983 7998 9858
0648 1753 3161 4350 6081 8052 9892
0752 1847 3262 4410 6226 8353
0884 2141 3280 4567 6456 8437
0938 2195 3338 4603 6669 8523
0977 2300 3499 4619 6802 8721
1039 2411 3549 4655 6871 8763

**ROSA DEER SUPER TUESDAY**
DrawDate on:30/08/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 933346
2nd Prize Rs.7000/- 21992
3rd Prize Rs.3500/-
14515 56354 59492 65655 73611
81760 83116 91235 91693 98294
4th Prize Rs.200/-
0388 0994 1823 1893 3533 4340 6841
8372 9015 9686
5th Prize Rs.100/-
1365 1691 2307 4201 4658 5276 5397
6545 8509 8681
6th Prize Rs.50/-
0013 2155 3000 4420 5734 7849 9260
0217 2361 3231 4459 5822 7866 9314
0223 2441 3293 4608 6069 8044 9330
0283 2504 3431 4668 6209 8056 9578
0524 2529 3654 4729 6305 8102 9673
0602 2539 3669 4795 6412 8229 9793
0882 2592 3743 4940 6577 8241 9805
0917 2630 3746 5294 6870 8343 9908
1049 2707 3785 5344 7197 8382 9940
1262 2765 3807 5435 7274 8536 9952
1538 2805 3890 5541 7296 8678
1771 2827 3929 5620 7383 8786
1927 2952 4038 5629 7426 8857
2007 2963 4132 5652 7492 9129
2056 2996 4264 5682 7775 9204

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 245797
2nd Prize Rs.7000/- 76870
3rd Prize Rs.3500/-
05930 12766 15119 16296 42855
51265 67993 77474 86319 91232
4th Prize Rs.200/-
0091 2367 2824 3807 4863 5720 5867
5920 8823 9610
5th Prize Rs.100/-
0118 0547 1852 3424 4583 4584 4790
6290 6660 9520
6th Prize Rs.50/-
0436 1934 3596 4719 6466 7594 9271
0626 2133 3618 4751 6589 7636 9315
0628 2341 3689 4771 6794 7697 9362
0795 2568 3844 4879 6880 7792 9373
0872 2569 3943 4913 6922 8075 9422
0977 2850 4038 5036 6936 8089 9546
1107 2928 4093 5375 6967 8128 9585
1135 3012 4244 5446 7153 8239 9663
1147 3154 4256 5623 7165 8274 9739
1545 3265 4376 5692 7202 8294 9958
1555 3279 4383 5710 7314 8917
1655 3334 4402 5784 7317 8959
1838 3538 4445 5998 7363 9074
1909 3549 4468 6101 7440 9077
1917 3583 4582 6177 7455 9086

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:30/08/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 177925
2nd Prize Rs.7000/- 96800
3rd Prize Rs.3500/-
19238 23905 25286 36812 38409
51596 53144 74114 82524 96321
4th Prize Rs.200/-
1260 1466 4536 5297 6020 6511 6528
7367 8040 8755
5th Prize Rs.100/-
3662 3700 4887 5358 6228 6722 8237
8413 9282 9575
6th Prize Rs.50/-
0162 1963 2720 3853 5304 7218 9279
0175 2023 2742 3977 5439 7509 9294
0377 2045 2812 4079 5522 7636 9381
0385 2068 2814 4218 5535 7999 9451
0435 2070 2843 4611 5606 8013 9554
0450 2141 2861 4672 6105 8104 9567
0560 2195 2925 4714 6442 8163 9577
0654 2297 3149 4764 6521 8279 9626
0847 2402 3204 4767 6554 8293 9751
1109 2440 3207 4845 6602 8374 9755
1174 2472 3266 4949 6644 8546
1377 2547 3487 4955 6692 8571
1866 2552 3625 5110 6850 8664
1889 2599 3801 5159 6853 8999
1954 2611 3845 5191 7027 9149

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 835532
2nd Prize Rs.7000/- 79545
3rd Prize Rs.3500/-
10523 27882 37955 49928 61538
65583 85288 87636 91470 98912
4th Prize Rs.200/-
0096 0477 3216 3389 6298 7181 7616
8641 8811 9909
5th Prize Rs.100/-
0135 1545 1957 2358 4041 4188 5762
5794 8483 8707
6th Prize Rs.50/-
0083 1254 2939 3598 5123 7218 8558
0439 1405 2962 3652 5182 7260 8574
0466 1414 3036 3745 5213 7271 9144
0554 1456 3069 3746 5348 7381 9278
0599 1462 3122 3975 5363 7431 9314
0613 1463 3156 4043 5656 7433 9397
0652 1651 3170 4084 5759 7818 9431
0674 1875 3193 4136 5826 7946 9662
0757 1895 3226 4235 6088 8055 9820
0766 1929 3238 4433 6315 8112 9850
0840 2713 3402 4586 6401 8174
0850 2775 3409 4691 6915 8301
1034 2802 3428 4728 6981 8314
1199 2803 3503 4857 7185 8372
1242 2873 3587 4951 7203 8457

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:30/08/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 841403
2nd Prize Rs.7000/- 84904
3rd Prize Rs.3500/-
08914 11967 25911 30084 39850
62767 64324 67295 84393 87079
4th Prize Rs.200/-
0018 0444 0827 2066 2585 2635 2873
5554 6214 9452
5th Prize Rs.100/-
1312 1627 1822 5388 7242 7700 8050
8463 8573 8614
6th Prize Rs.50/-
0303 1617 3303 4966 6157 7774 9109
0557 1851 3425 5026 6198 8108 9134
0666 1874 3488 5162 6365 8143 9307
0906 1881 3686 5242 6519 8149 9406
0907 2148 3755 5396 6571 8221 9481
0946 2336 4012 5418 6627 8447 9561
0998 2372 4283 5522 6638 8459 9631
1034 2500 4308 5540 6734 8517 9660
1111 2548 4403 5566 6992 8886 9779
1197 2597 4446 5580 7080 8920 9954
1244 2608 4525 5637 7150 8925
1256 2621 4608 5737 7291 8955
1464 2907 4633 5887 7338 8961
1470 3284 4766 6070 7387 8987
1568 3301 4798 6132 7496 9074

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 396692
2nd Prize Rs.7000/- 92060
3rd Prize Rs.3500/-
14903 19456 23990 38449 43954
72808 73600 90398 94098 99322
4th Prize Rs.200/-
3601 4290 4338 5714 5741 6331 6906
7407 7454 9143
5th Prize Rs.100/-
1902 2636 2774 4087 6726 6861 7911
8838 9619 9813
6th Prize Rs.50/-
0072 1900 3822 4921 5997 7541 8929
0221 2054 3832 4981 6065 7628 8955
0495 2133 3963 5052 6111 7764 9003
0634 2186 3993 5160 6123 7898 9128
0672 2261 4089 5249 6140 8009 9250
0878 2274 4147 5253 6235 8063 9380
0934 2336 4168 5270 6472 8276 9414
0955 2422 4190 5277 6546 8308 9581
1109 2546 4266 5280 6557 8409 9768
1247 2688 4380 5367 6614 8467 9954
1288 3118 4405 5624 7109 8592
1388 3182 4536 5736 7242 8702
1420 3299 4657 5765 7352 8776
1499 3569 4720 5883 7511 8785
1575 3724 4769 5930 7534 8829

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:30/08/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 536277
2nd Prize Rs.7000/- 32276
3rd Prize Rs.3500/-
00312 02907 30221 38995 45994
59613 68631 71740 90865 93153
4th Prize Rs.200/-
1876 1998 3514 3867 5962 7555 7866
8606 8704 8999
5th Prize Rs.100/-
1680 1747 2503 2600 4052 4444 7307
7873 9041 9773
6th Prize Rs.50/-
0084 1447 2535 4728 5889 7216 9170
0135 1573 2786 4745 5935 7220 9303
0184 1733 3041 4753 5960 7222 9327
0295 1750 3276 5012 6262 7366 9471
0422 1803 3663 5099 6492 7436 9516
0674 1979 3756 5130 6524 7533 9559
0675 2025 3811 5294 6525 7961 9594
0692 2100 4036 5363 6591 8078 9764
0719 2131 4185 5371 6645 8093 9792
0976 2240 4250 5474 6707 8198 9949
1133 2243 4436 5578 6860 8242
1143 2288 4453 5719 6917 8547
1172 2344 4485 5728 6975 8594
1214 2347 4553 5799 7036 8714
1343 2408 4709 5859 7148 8741

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 132706
2nd Prize Rs.7000/- 73287
3rd Prize Rs.3500/-
33622 39631 46062 50065 71483
75813 81314 88254 93259 98904
4th Prize Rs.200/-
0055 1509 3127 3241 4134 6647 6751
7563 7846 9827
5th Prize Rs.100/-
1116 2003 4381 4767 5340 5802 8084
8442 8615 9119
6th Prize Rs.50/-
0125 1206 2332 3976 5118 6342 8326
0156 1377 2550 4018 5262 6559 8429
0181 1463 2636 4077 5568 6564 8475
0214 1500 2670 4119 5611 6829 8730
0264 1534 2814 4232 5625 6833 8816
0282 1604 3044 4244 5828 7002 9511
0378 1693 3098 4332 5841 7269 9523
0476 1735 3204 4520 5858 7416 9567
0501 1803 3279 4579 5869 7460 9601
0575 1941 3386 4624 6100 7770 9650
0604 2002 3478 4673 6147 8069
0895 2135 3558 4789 6150 8151
0974 2147 3624 4883 6157 8178
1037 2292 3725 4928 6237 8246
1111 2307 3960 4950 6289 8293

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:30/08/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 742714
2nd Prize Rs.7000/- 75481
3rd Prize Rs.3500/-
18270 29335 31535 42588 53622
64700 64938 75987 86131 97801
4th Prize Rs.200/-
0950 1541 2261 3619 3728 4591 5115
5219 8244 9817
5th Prize Rs.100/-
1412 2250 2450 3223 4208 4536 5506
5599 6305 9327
6th Prize Rs.50/-
0023 1375 3353 4521 5635 6812 8624
0183 1494 3356 4561 5758 6849 8658
0212 1516 3378 4609 5819 6861 8695
0244 1619 3403 4667 5954 6929 8795
0313 1729 3688 4677 6015 7165 8967
0343 1771 3745 4930 6061 7242 9124
0369 1873 3857 5024 6106 7290 9425
0705 1895 3920 5100 6175 7478 9718
0776 2006 4163 5135 6189 7486 9974
0935 2307 4283 5276 6373 7571 9980
0992 2324 4343 5293 6471 7847
1099 2473 4358 5340 6505 7902
1260 2797 4367 5417 6610 7916
1261 2898 4485 5594 6711 7969
1340 3199 4490 5624 6761 8475

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 417379
2nd Prize Rs.7000/- 96620
3rd Prize Rs.3500/-
17525 28535 39806 41664 52981
63285 74485 85445 85833 96397
4th Prize Rs.200/-
0426 1779 1909 1963 2764 4549 5664
7692 7721 7845
5th Prize Rs.100/-
2308 5554 6025 6252 6578 7493 7673
8513 9180 9948
6th Prize Rs.50/-
0108 1436 2858 4776 6250 7353 9043
0230 1534 2982 4785 6255 7518 9061
0238 1703 3165 4853 6276 7587 9134
0288 1763 3649 4880 6329 7798 9163
0336 1938 3710 5005 6407 7932 9201
0408 2054 3939 5225 6496 8005 9271
0413 2112 3993 5309 6603 8057 9308
0782 2143 4047 5316 6631 8070 9321
0844 2422 4097 5326 6813 8142 9389
0848 2570 4118 5338 6862 8369 9973
0875 2582 4147 5431 6901 8509
1053 2693 4228 5444 7128 8517
1087 2700 4268 5713 7169 8657
1203 2775 4463 5745 7240 8844
1306 2778 4632 5899 7341 8972

# గవర్నర్, సిఎం 'చవితి' శుభాకాంక్షలు





**విజయవాడ, ఆగస్టు31,ప్రభాతవార్త ప్రతినిధి :** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారన్నారు. యువత పెద్దసంఖ్యలో ఉత్సాహకంగా వినాయకున్ని ఆరాధించడం ప్రత్యేకమని గవర్నర్ పేర్కొన్నారు. భక్తులు తమ ఆకాంక్షలకు అనుగుణంగా చేసే ప్రయత్నాలను సఫలం చేసుకునే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారని బిశ్వభూషణ్ హరిచందన్ వివరించారు. పండుగ సందర్భంగా ఆరోగ్యనిబంధనలను ప్రజలు పాటించాలని కోరారు. కొవిడ్-19 మహమ్మారి సృష్టించిన పరిస్థితులను అధిగమించి శాంతి, సామరస్యంతో జీవితాన్ని గడపడానికి అవసరమైన శక్తిని విశ్వజనావళికి ప్రసాదించాలని తాను విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వినాయకచవితిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకల శుభాలు కల గాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిల షించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుగు ఎదురవుతున్న ఆటంకాలు, విఘ్నాలన్నీ తొలగిపోవాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.రాష్ట్రాభ్యున్నతికి ఆ దేవుని ఆశీస్సులు మెండుగా లభించాలని ప్రజలు ఆకాంక్షించాలన్నారు.



మంగళవారం శ్రీశైలంలో పూర్ణకుంభంతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఈఒ లవన్న, తదితరులు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు30,ప్రభాతవార్త:** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో మంగళవారంనాడు కేంద్ర సాంస్కృతిక మరియు టూరిజం శాఖ మంత్రివర్యులు సతిసమేతంగా శ్రీశైలంకు మల్లన్న దర్శనార్ధం చేరుకున్నారు.కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డిలు అర్చకస్వాములు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తదుపరి వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేద మంత్రాలు వల్లించి తీర్ధప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు.

# బల్క్ డ్రగ్ పార్కుకు అనుమతి

≫ప్తంగా బల్క్ డ్రగ్ పార్కుల కోసం 13 రాష్ట్రాల పోటీ పడితే అందులో మూడు రాష్ట్రాలు మాత్రమే బల్క్ డ్రగు పార్కు పారిశ్రామిక వాడలను దక్కించుకున్నాయి.దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణా, తమళినాడు, కర్టాటక రాష్ట్రాల బల్క్ డ్రగ్ పార్కు కోసం పోటీ పడ్డాయి,రాష్ట్రంలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు కోసం 2020 ఆగస్టులోనే రా ష్ట్ర కేబినేట్ తీర్మానం చేసింది. తూర్పుగోదావరిజిల్లా కేపీ పురంలో 2వేల ఎకరాల్లో బల్క్ డ్రగ్ పార్కు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ప్రభుత్వ ప్రైవేటు ఆపరేటర్లు మొత్తంగా రూ.6,940కోట్లు పెట్టుబడులు వస్తాయన అంచనా వేస్తోంది. ఇందు కోసం ప్రత్యేక వాహక సంస్ధను కుడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ప్రైవేటు భాగస్వామి ద్వారా బల్క్ డ్రగ్ పార్కును అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఓటు బలమైన పునాది

≫ ప్రాధాన్యతో కూడుకున్న అంశమన్నారు. ఆధార్‌తో ఓటరు గుర్తింపు అనుసంధానం అయినప్పుడు ఎన్నో విస్తృత ప్రయోజనాలుం టాయన్నారు. అవన్ని వ్యవస్థకు మంచి చేసేవిగానే ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం పట్ల అవగాహన కల్పించటానికి వీలుగా ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని ఎన్నికల సంఘం రాష్ట్ర ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా గవర్నర్ హరిచందన్‌కు వివరించారు.ఎన్టీఆర్ విజయవాడ జిల్లా పాలనాధికారి ఢిల్లీరావు,.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా,సంయుక్త పాలనాధికారి నుపూర్ అజయ్‌కుమార్, రాజ్ భవన్ సంయుక్త కార్యదరి ్శ సూర్య ప్రకాశరావు, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.,ఈ కార్యక్రమానికి అనుసరణగా జరిగిన మరో కార్యక్రమంలో నెల్లూరు రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహి స్తున్న బ్లడ్ బ్యాంకుకు కృష్ణ చైతన్య విద్యాసంస్థల అధినేత చంద్రశేఖరరెడ్డి అందించిన రూ.25లక్షల విరాళానికి సంబంధించిన చెక్కు నకలును గవర్నర్ హరిచందన్ ఆవిష్కరించారు.విపత్తుల వేళ అండగా నిలుస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయ మన్నారు. ఈ సొసైటీకి విరాళం అందించిన చంద్రశేఖరరెడ్డిని అభినందించారు.

## భారత్‌పై డ్రాగన్ నిఘా పంజా

≫ తీసుకోవడం మొదలుపెట్టింది. తూర్పు లద్దాఖ్‌లోని పాంగాంగ్ సరస్సు సమీపంలో చైనా దళాల కదలికలు తీవ్రమయ్యాయి. తాజాగా అక్కడ నిఘా కోసం రాడోమ్‌లను నిర్మిస్తోంది. వాతావరణ మార్పుల నుంచి రాడార్లను రక్షించేందుకు నిర్మించే డోము వంటి నిర్మాణాలను రాడోమ్‌లు అంటారు. వివాదాస్పదమైన ఫింగర్ 4 నుంచి ఫింగర్ 8 మధ్యలో ఈ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఉపగ్రహ చిత్ర నిపుణుడు డామియన్ సైమన్ డెట్రెస్‌ఫా పేరిట నిర్వహించే ట్విటర్ ఖాతాలో పోస్టు చేశారు. వాతావరణం ఎంత తీవ్రంగా ఉన్నా రాడార్లు ఎలక్ట్రోమాగ్నటిక్ సిగ్నల్స్‌ను రిసీవ్ చేసుకోవడానికి వీలుగా ఈ రాడోమ్‌ల నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం నిర్మిస్తున్న రాడారుతో సరస్సు, దాని చుట్టుపక్కల శిఖరాలపై పూర్తిగా నిఘా పెట్టవచ్చు. ఇక్కడకు సమీపంలోనే సోలార్ ప్యానెళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ రాడార్ల సాయంతో సరస్సు పరిసరాల్లో భారత్ దళాల కదలికలపై చైనా నిఘా పెట్టడానికి అవకాశం లభిస్తుంది. డ్రాగన్ 1958లో స్వాధీనం చేసుకున్న ఖుర్నాక్ ఫోర్టు ప్రాంతాన్ని బాగా వాడుకుంటోంది.

## వారం - వర్జ్యం

**31-8-2022 బుధవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
చవితి మ.1-32; చిత్త రా.11-30
వర్జ్యం ఉ.7-31 ల 9-06
తిరిగి వర్జ్యం తె.4-59 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది. గృహ యోగం.

**వృషభం:** దేవాలయాలు సందర్శిస్తారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు.

**మిథునం:** శుభ వార్తలు వింటారు. చిరు వ్యాపారులకు లాభాలు బాగుంటాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వృత్తి వ్యాపారులకు లాభం.

**సింహం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**కన్య:** నూతన వాహన యోగం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** స్త్రీలకు శుభ యోగం. ధర్మ రక్షణకై పాటుపడతారు. రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** ధార్మిక చింతన అలవడుతుంది. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. రుణాలు తీరుస్తారు.

**కుంభం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విద్యార్థులకు బాగుంటుంది.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వారం - వర్జ్యం

**1-9-2022 గురువారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
పంచమి మ.12-33; స్వాతి రా.11-03
శేష వర్జ్యం ఉ.6-33
తిరిగి వర్జ్యం తె.4-27 ల 5-59
రా.కా. మ.1-30 ల 3-00
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. సాహితీ చర్చల్లో పాల్గొంటారు.

**వృషభం:** దేవాలయాలు సందర్శిస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి.

**మిథునం:** వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రయాణం లాభిస్తుంది.

**కన్య:** చిరు వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. అనుకోని వార్తలు వింటారు.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. గృహ యోగం.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సంతానాభివృద్ధి బాగుంటుంది.

**మకరం:** సామాన్యంగా ఉంటుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. క్రీడాకారులకు ప్రోత్సాహం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంతర్జాతీయ కవితలు,కథల పోటీల ఫలితాలు ప్రకటించిన ఆంధ్రసారస్వత పరిషత్

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆజాదీకా అమృత మహోత్సవాలు సం దర్భంగా బాలబాలికలకు అంతర్జాతీయ స్థాయిలో కవితలు,కథల పోటీలను నిర్వహించింది.ఈ పోటీ ఫలితాలను సంస్థ కార్యదర్శి చక్రావధానుల రెడ్డెప్ప ధనేజీ వెల్లడించారు.కవితల పోటీల్లో మదనపల్లి రిషివాలీ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి పి.ధృవరాజు, గోస్పాడు మండలం జిల్లెల గ్రామం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని జి.అఃల, ఏలూరు సత్రంపాడు జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థిని వి.గీతిక ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు పొందారు. నిజమాబాద్ తడపాకల్ జెడ్పీహెచ్ 10వ తరగతి విద్యార్ధిని ఏ.సంయుక్త,శ్రీశైలం ప్రాజెక్ట్ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులం 10వ తరగతి విద్యార్థి డి.షరీప్.మహబూబ్‌బాద్ జిల్లా గుడూరు ప్రభుత్వ టి.డబ్ల్యుఏ ఉన్నత పాఠశాల 9వ తరగతి విదా ్యర్థిని భాను ప్రియలకు ప్రోత్సహక బహుమతులు లభించాయి.కథల విభాగంలో మన్యం జిల్లా సీతం పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి డి.రోహిత,నిజమాబాద్ తడపాకల్ జెడ్పీహెచ్ 9వ తరగతి విద్యార్థి ఎ,గీతిక,శ్రీశైలం సరస్వతి శిశు విద్యామందిరం విద్యార్థి ఈ.సౌమ్య ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు పొందారు. కృష్ణాజిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థి చోడగిరి ప్రదీప్,జడ్చర్ల జెడ్పీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి మహాలక్ష్మి,రెబ్బెన టిడిబ్ల్యుఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని ఎన్.మహాలక్ష్మి ప్రోత్సహక

# ఆర్టీసీలో నగదురహిత లావాదేవీలు

≫ రు. బయలు దేరిన బస్ నందు తదుపరి స్టేజి నందు ఎక్కుటకు ముందస్తూగా టిక్కెట్‌ను రిజర్వ్ చేసుకొనే సదుపాయము. కాగిత రహిత బస్ పాస్ సదుపాయం, ప్రయాణికులకు ఒకే యాప్ నందు ముందస్తూ టిక్కెట్ బుక్ చేసుకొనుట, బస్సుల గమనములు, సరుకు రవాణా వివరములు తెలుసుకొనుట, గ్రామీణ ప్రాంత బస్సుల టిక్కెట్స్ కొనుగోలు చేయుట, ప్రయాణికులు నగదు ద్వారానే కాకుండా యూపిఐ, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, వాలెట్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ మరియు ఇతర కార్డ్‌ల ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేసే సదుపాయాన్ని ఆర్టీసీ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భారీగా టిఎఎస్ పెట్టుబడులు

≫గంలో పెట్టుబడులకైనా తమ రాష్ట్రం అనుకూల స్థితిలో ఉందని సీఎం జగన్ వారికి తెలిపారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు ఎలాంటి సహాయ,సహకారాలు అందించడానికైనా తమ ప్రభుత్వం సిద్దంగా ఉందని సీం జగన్ తెలిపారు.పారిశ్రామిక విధానాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.తమ రాష్ట్రంలో అన్ని రవాణా వ్యవస్థలు పటిష్టంగా ఉన్నట్లు వివరించారు.అంతే కాకుండా రాష్ట్రంలో సుశిక్షితులైన మానవ వనరులు,మౌలిక సదుపాయాలు అధికంగా వున్నాయని తెలిపారు.ఆయా నైపుణ్యతా రంగాల్లో యువతకు తమ ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని తెలిపారు. పారిశ్రామిక విధానాలు,ఇతరంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని కలిగి ఉందన్నారు. పారిశ్రామిక,కార్మిక భద్రతా విధానాల్లో మెరుగైన రీతిలో వ్యవహరిస్తోందని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కరికాల్ వలవెన్,ఏపీఈడీబీసీ సీఈవో జవ్వాది సుబ్రహ్మణ్యం, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత కుప్పంలో అరాచకం

≫ చేసి జైలుకు పంపితే తాము అధికారం లోకి వస్తే ఇంతకు ఇంత అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఎలా చెబితే అలా విని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పలు సెక్షన్లు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. కుప్పం అభివృద్ధికి ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏమి చేయలేదని సిఎంగా నారా చంద్రబాబునాయుడు వున్న సమయంలోనే కుప్పంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశార న్నారు. కుప్పంలో రోడ్ల నుండి ఫ్లై ఓవర్ల నిర్మా ణం వరకు, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు, పరిశ్రమలు ఏర్పాటు చేశారన్నారు.

సిఎంగా చంద్రబాబునాయుడు వున్న సమయంలో ఆయన తలచుకొని వుంటే వైకాపా నాయకులు, కార్యకర్తలు రోడ్లపై తిరిగే వారు కాదని పేర్కొన్నారు. సిఎంగా చంద్రబాబు నాయుడు వున్న సమయంలో కుప్పంలో ఎలాంటి సంఘటనలు జరుగలేదని, ఈ మూడేళ్ళ కాలంలో అక్కడికి పులివెందుల, ఇడుపులపాయ రౌడీరాజ్యం వచ్చిం దన్నారు. కుప్పంలో అక్రమ క్వారీ పనులను అడ్డుకోవడంతోనే అధికార వైకాపా నాయకులు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లు కుప్పంలో అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తూ కోట్ల రూపాయలను ఆర్జిస్తున్నారన్నారు. కుప్పంలో వైకాపా నాయకులు చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా అన్న క్యాంటీన్‌పై దాడికి పాల్పడి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు.

భవి ష్యత్తులో ప్రస్తుతం అరాచకానికి పాల్పడుతున్న వైకాపా నాయకులు, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు, పోలీసులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు

fb.com/vaartha

PUBLISHED FROM KURNOOL, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 212, పేజీలు : 8+4 వెల : 6.50


ప్రముఖ ఆర్థికవేత్త అభిజిత్ సేన్ కన్నుమూత 5లో

ఆజాద్‌కు మద్దతుగా క్యూకట్టిన కాశ్మీర్ నేతలు



వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు

**శుభాకాంక్షలు**

–డా॥ గిరీష్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

పండుగ సందర్భంగా బుధవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం రెండో తేదీ శుక్రవారం.

# నిర్విరామంగా విలేజ్ క్లినిక్‌లు



## ప్రతి ఇంటికి చేరువలో ఆధునిక వైద్యసేవలు

## రిఫరల్ వైద్యకేంద్రాలుగా హెల్త్ క్లినిక్కులు

## అత్యాధునిక ల్యాబ్‌లు, రేడియాలజీ సేవలు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత ఆధునీక వైద్యసేవలను ప్రభుత్వరంగ ఆస్పత్రుల్లో క్షేత్రస్థాయి నుంచి అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందుకు అనుగుణంగా జనభాను అనుసరించి ప్రతి గ్రామంలో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువగా విలేజీక్లినిక్కులను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విలేజీ క్లినిక్‌లకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసే ప్రభుత్వ ప్రక్రియ దాదాపు ముగింపుకు వచ్చింది. క్లినిక్‌ల్లో అత్యధిక భాగం నిర్మాణ పూర్తయి ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయి. అక్టోబరు నాటికి వీటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యంత సమీపంలో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మార్గదర్శకాలు జారీ చేసారు. సమాచారశాఖ, ఏపీ సీఎంవో నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి విలేజీ క్లినిక్కులు, అర్బన్ క్లినిక్‌ల ప్రారంభం ప్రగతిపై వైద్యఆరోగ్యశాఖాధికారులకు అప్డేట్ ఆదేశాలను ఇస్తున్నారు. సమాచార నివేదికలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ ప్రతి గ్రామంలో ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలన్న రీతిలో గ్రామీణ క్లినిక్కులు, ఆరోగ్యఉపకేంద్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. కొత్తగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, వాటితోపాటు పూర్తి స్థాయిలో అన్ని సదుపాయాలతో ఆస్పత్రులకు భవనాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు, నాడు, నేడు కార్యక్రమంలో అంతర్భాగంగా కీలకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని ఆధునీక వైద్య పరీక్షల సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ వైద్యానికి సంబందించి ముఖ్యమంత్రి జారీ చేసిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ వేగంగా చర్యలను చేపట్టింది. ప్రతి గ్రామంలో రెండు కిలో మీటర్ల పరిధిలో విలేజీ క్లినిక్కులు, ఆరోగ్య ఉప(వికాస) కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటుగా, ఆ క్లినిక్కుల్లో రోజులలో 24గంటలు సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్యఆరోగ్యశాఖ కార్యచరణ ప్రణాళికను రూపొందించింది. ప్రతి క్లినిక్కులో ఇద్దరు నుంచి ముగ్గురు వరకు ఎఎన్ఎంలు, ఇద్దరు స్టాఫ్‌నర్సులుతో పాటు, సాధారణ, సంక్లిష్ట, తరుణవ్యాధులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతుంది. వీరిలో ఒకరు బీఎస్సీ నర్సింగ్, తత్సమాన విద్యార్హతలతో ఉంటారని సమాచారం. మిడ్ ప్రోవైడరులుగా ప్రభుత్వం విధానంలో వ్యవహరిస్తారు. ఈ ఆస్పత్రులన్ని రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయి, ప్రతి కేసును సాధ్యమైనంత వరకు స్థానికంగా చికిత్సను అందించి, అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుని ద్వారా వైద్యసేవలు అందిస్తారు,. కేసును బట్టి వైద్యులు విలేజీ క్లినిక్కులకు వచ్చి పరీక్షించి వెళ్తారు, స్టాఫ్ నర్సుల్లో వీలైనంత వరకు ఒకరిని బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన వారిని నియమిస్తారు. ఇక్కడ నుంచే ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు కేసులు పంపించే విధంగా చర్యలు తీసుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో 11వేలవరకు ≫2

## బల్క్ డ్రగ్ పార్కుకు అనుమతి


**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బల్క్ డ్రగ్ పార్కుకు కేంద్రం ప్రభుత్వం అనుమతినిచ్చింది. తూర్పు గోదావరి జిల్లా కేపీ పురంలో బల్క్ పార్కు ఏర్పాటు ఆమోదాన్ని తెలియజేస్తూ ఏపీ ప్రభుత్వానికి లేఖను రాసింది. వారం రోజులు లోపుగా ఆ లేఖను అనుసరించి తమ అంగీకారాన్ని తెలియజేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర రసాయనాలు, ఎరువులు ఔషద మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ ప్రాజెక్టుకు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా కేంద్రం రూ.1000కోట్లు ఆర్థిక సాయం అందించనుంది. ఈ మేరకు సీఎస్ సమీర్ శర్మకు ఆ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ఎన్, యువరాజ్ లేఖ రాసారు. అనుమతి లేఖ అందిన వారం రోజుల్లోగా ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం అంగీకారాన్ని తెలియజేయాల్సిందిగా కేంద్రం పేర్కొంది. 90 రోజులో ్లగా ప్రాజెక్ట్ డీపీఆర్‌ను కూడా సమర్పించాల్సిందిగా సూచించింది. కేంద్ర మంత్రిత్వశాఖ తన లేఖలో పేర్కొంది. బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటులో భాగంగా కేంద్రం గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌గా రూ.1000 కోట్లు ఆర్థి కసాయం ≫2

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ ఫలితాలు విడు దలయ్యాయి, మంగళవారం ఈ ఫలితాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి శేషగిరిబాబు ఫలితాలను విడుదల చేసారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించారు. మొదటి. రెండవ సంవత్సర అడ్వాన్సుడ్ సప్లిమెంటరీఫలితాల్లో మొత్తం 1,28,705 మంది ఉత్తీర్ణతను సాధించారు. ఈ పరీక్షలో జనరల్‌లో 3,28,831 మంది ఒకేషనల్‌లో 37,712 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ జనరల్ పరీక్షల్లో 35శాతం, ఒకేషనల్‌లో 42శాతం, ఇంటర్ సెకండీయర్ వరకు జనరల్‌లో 33శాతం, ఒకేషనల్‌లో 46శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ పరీక్షలకు సంబంధించిన మార్కుల మెమోలు వెబ్‌సైట్‌లో ఉంచుతారు. రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు సంబంధించిన దరఖాస్తులను సెప్టెంబరు10వ తేదీవరకు స్వీకరిస్తారు. ఇక మొదటి సంవత్సరం పరీక్షలు రాసి ఇంప్రూవ్‌మెంట్ కోసం 1,47,164 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 1,28,573 మంది మెరుగైన ఫలితాలను సాధించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఇంటర్ బోర్డు అధికారులు ప్రభాకరరెడ్డి, గౌడ్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌పై డ్రాగన్ నిఘా పంజా

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** ఒకసారి దెబ్బతింటే మరోసారి అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చైనా జాగ్రత్త పడుతోంది. గతంలో డోక్లాం వద్ద భారత్‌తో సైనిక సంక్షోభం తలెత్తాక అక్కడ ఏకంగా ఒక గ్రామం, ఇతర నిర్మాణాలను చేపట్టింది. తాజాగా పాంగాంగ్ సరస్సు వద్ద కూడా అటువంటి వ్యూహాన్నే అమలు చేస్తోంది. గతంలో ఇక్కడ చైనా ఈ సరస్సు ఉత్తరం వైపు భారత్ భారత్ భూభాగాల్లో చొరబడి తిష్ట వేయడంతో భారత్ సైన్యం మెరుపు వేగంతో ఆపరేషన్ నిర్వహించి దక్షిణం వైపున కైలాశ్ రేంజిలోని కీలక శిఖరాలు స్వాధీనం చేసుకుని మాల్డో గారిసన్‌పై గురిపెట్టింది. దీంతో డ్రాగన్ చర్చల్లో రాజీకొచ్చి ఉత్తరం వైపు భూభాగాలను ఖాళీ భూభాగాలను ఖాళీచేసింది. భారత్ కూడా కైలాస్ రేంజి నుంచి వెనక్కి తగ్గింది. మరోసారి భారత్ వైపు నుంచి ఇలాంటి మెరుపు ఆపరేషన్లు జరగకుండా చైనా అన్నిరకాల జాగ్రత్తలు ≫2



## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 60.67 కోట్లు |
| మరణాలు-64.90 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 7,591 |
| మరణాలు - 45 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 190 |
| మృతులు -0 |



మంగళవారం సిఎం జగన్‌తో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కార్పొరేట్ ఎఫైర్స్,రెగ్యులేటరీ హెడ్‌జె శ్రీధర్

# రాష్ట్రంలో భారీగా టిఎఎస్ పెట్టుబడులు

## సిఎం జగన్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

## రక్షణ, వైమానిక ఉత్పత్తులకు సిద్ధం

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రతినిధులు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డిని కలుసుకున్నారు. సీఎం జగన్ క్యాంపు కార్యలయొంలో ఆయనను కలుసుకున్న టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రతినిధులు ఏపీలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రక్షణ. వైమానిక రంగంలో తయారీ, నిర్వహణ తదితరంశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్దంగా ఉన్నట్లు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ కారొసిఎం జగన్‌తో సంస్థ ప్రతినిధుల భేటీరక్షణ, వైమానిక ఉత్పత్తులకు సిద్ధప్రరేట్ ఎఫైర్స్, రెగ్యూలేటరీ హెడ్‌జె శ్రీధర్, ఏరోస్పేస్, డిఫెన్ హెడ్ మసూద్ హుస్సేనీ సీఎం జగన్‌కు తెలిపారు. పారిశ్రామికంగా ఏ రం ≫2

# నీటి సమస్య రానివ్వం

## అందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నాం: డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



**ప్రభాతవార్త-విశాఖపట్నం:** రాష్ట్రంలోని అన్నీ గ్రామాల్లో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ అందిస్తున్నట్టు వివరించారు. కొన్ని గ్రామాల్లో ఈ పనులు పూర్తి అయ్యాయని, మరికొన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. భవిష్యత్‌లో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చేయడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నీటి సమస్య నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, ఆ ప్రణాళికను ఇప్పటికే కార్యరూపంలోకి తెచ్చినట్టు ఆయన వెల్లడించారు. భవిష్యత్‌లో ఏ గ్రామానికి వెళ్లినా నీటి సమస్య అనే ప్రస్తావన లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

**'గడప గడపకూ మన ప్రభుత్వం'నకు విశేష స్పందన**

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు వివరించారు. ఏ గడపకూ వెళ్లినా... బ్రహ్మరథం పడుతున్నాం న్నారు. 'జగనన్న' అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలు లబ్ది పొందుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

**నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా...**

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం, తారువా గ్రామంలో నీటి సమస్య వుందని నిరూపిస్తే రాజకీయాల నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటానని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సవాల్ విసిరారు. తారువా గ్రామంలో నీటి సమస్య వుందని అసత్య ప్రచారం చేయడాన్ని మానుకోవాలన్నారు. ఈ గ్రామంలో తాను సర్పంచ్‌గా వున్నప్పుడు... 1995లో 40 వేల లీటర్ల కెపాసిటీ కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అప్పట్లోనే ప్రతి వీధికి కుళాయి కనెక్షన్‌ను అందించినట్టు వివరించారు. 28 బోరువెల్స్‌ను సైతం ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. నీటిని అన్ని రకాలుగా ఉపయోగించుకొనే విధంగా అప్పట్లోనే... కొళాయిలతో పాటు బోరు వెల్స్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తాను దేవరాపల్లి జడ్పీటీసీగా వున్న సమయంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలను తారువా గ్రామంలో చేపట్టినట్లు ఆయన వివరించారు.

## జయలలిత మృతిపై విచారణకు తమిళనాడు ప్రభుత్వం నిర్ణయం 5లో



తన ఓటరు కార్డును ఆధార్‌కార్డ్‌తో అనుసంధానం చేస్తున్న గవర్నర్ హరిచందన్

## ప్రజాస్వామ్యవ్యవస్థకు ఓటు బలమైన పునాది -గవర్నర్ హరిచందన్

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పౌరులందరు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆధార్‌తో ఓటరు గుర్తింపు కార్డును అనుసంధానం చేసుకోవాలని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వంటిదన్నారు. ఆధార్‌తో అనుసంధానం చేసుకోవడం వలన ఎన్నికల వ్యవస్థలో మంచి ఫలితాలు ఆశించగలుగుతామన్నారు. మంగళవారం రాజ్‌భవన్ వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్నికల సంఘం రాష్ట్ర ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా నేతృత్వంలో గవర్నర్ దంపతులు ఓటరు గుర్తింపు పత్రాలను ఆధార్‌నెంబర్‌తో అనుసంధానం చేయించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఓటరు కార్డు, ఆధార్ కార్డు అనుసంధాలు తప్పనిసరి కానప్పటికి పౌరులు తమ వంతు బాధ్యతగా ఈ ప్రక్రియలో పాలుపంచుకోవాలన్నారు. ఓటు వినియోగం ఎంత ముఖ్యమో, ప్రజాస్వామ్య వ్యవస్థ బలీయమైన శక్తిగా రూపొందడం అంత ≫2

# ప్రశాంత కుప్పంలో అరాచకం

## అక్రమ క్వారీలపై పోరాడితే 'దేశం' నేతలపై దాడులు

## మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లపై నారా లోకేష్ ఫైర్



చిత్తూరులో జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**చిత్తూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:** పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులను విడిచిపెట్టే ప్రసక్తే లేదు. ప్రశాంతంగా వున్న కుప్పంలో వైకాపా రౌడీలు అరాచకం చేస్తుంటే పోలీసులకు కన్పించడం లేదా!అంటూ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కుప్పంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలపై పోలీసు కేసులు నమోదై చిత్తూరు జైలులో రిమాండ్‌లో వున్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను పరామర్శించడానికి మంగళవారం జాతీయ తెలుగుదేశంపార్టీప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం చిత్తూరు వచ్చారు. చిత్తూరు జైలులో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను కలిసి వెలుపలికి వచ్చిన లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ కుప్పంలో రోడ్డుపై వెళ్తున్న నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైకాపా నాయకులు, కార్యకర్తలు రాళ్ళు విసిరారని వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలపాటు ముఖ్య మంత్రిగా పని చేసిన నారా చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గం కుప్పంను అభివృద్ధి పథంలోకి తీసుకెళితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన వైకాపా నాయకులు కుప్పంలో రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు ≫2

## ఢిల్లీ మద్యంపాలసీపై కేజ్రీవాల్‌కు అన్నాహజారే లేఖ 5లో



## ఆర్టీసీలో నగదురహిత లావాదేవీలు

### కాగిత రహిత బస్‌పాస్ సదుపాయం

**సచివాలయం, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతనంగా ఆధునికసాంకేతికతతో (నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించుటకు) యూనిఫైడ్ టిక్కెటింగ్ సొల్యూషన్ (యూటిఎస్)ను సంస్థసిబ్బంది, ఉన్నతాధికారుల సమక్షములో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి తిరుమలరావు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి మరియు ప్రయాణికులకు మైరుగైన ఆధునిక సౌకర్యాలు కల్పించటానికి సిబ్బంది సహకారం అవసరం అన్నారు. యుటిఎస్‌కు సంబంధించి డిపో స్థాయిలో కండక్టర్, డ్రైవర్ నుండి పై స్థాయి అధికారి వరకు పాటించవలసిన నియమ నిబంధనలు మరియు సమగ్ర కార్యనియమావళితోపాటు యుటిఎస్ విధానం వలనకలిగే ప్రయోజనాలను వివరించా ≫2

